ఊరువాడ భోగి సంబరాలు

జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వాడ వాడ అంతా రంగోళితో కళ కళలాడాయి. ఇంటి ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులు దర్శనమిచ్చాయి. మూడు రోజుల పండుగలో భాగంగా శనివారం భోగిని ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామునే మహిళలు లేచి వాకిళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి తమ ప్రత్యేకతను చాటారు. ముఖ్యంగా యువతులు ఆకర్షణీయమైన ముగ్గులు వేయడంలో పోటీ పడ్డారు. అలాగే ఐదేళ్లలోపు బాల బాలికలకు భోగిపళ్లను పోసి భోదాలు జరిపించారు. – సాక్షి నెట్‌వర్క్:


జిల్లా కేంద్రంలోని జగదాంబకాలనీలో భోగి వేడుకలు


పతంగులతో యువతులు


జిల్లా కేంద్రంలో ముగ్గులు వేస్తున్న మహిళలు




పాన్‌చౌరస్తాలో..


గాలిపటాన్ని ఎగురవేస్తున్న దివ్యాంగుడితో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అడిషనల్ కలెక్టర్



బ్రాహ్మణవాడిలో ముగ్గులు వేస్తున్న మహిళలు


పాలకొండలో భోగి మంటల్లో కుటుంబసభ్యులు


గోల్డెన్‌హిల్స్ కాలనీలో..


గంగాపూర్‌లో భోగిమంటల్లో యువత

క్లుప్తంగా

ఆలయ అభివృద్ధి నిధుల ప్రొసీడింగ్ అందజేత

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): మహబూబ్‌నగర్ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో శ్రీకృష్ణ టాకీస్ సమీపంలో ఉన్న హనుమాన్ దేవాలయం అభివృద్ధి కోసం తన నిధుల నుంచి కేటాయించిన రూ.50 లక్షల ప్రొసీడింగ్స్ కాపీని శనివారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆలయ కమిటీ నాయకులను అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణమోహన్, ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలి

కోయిల్‌కొండ: మండలంలోని గార్లపహాడ్ పరిసరాల గ్రామాలను కలుపుతూ గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని జేఏసీ నాయకులు రామునాయక్, వెంకట్రామిరెడ్డి, శ్రీహరిగౌడ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లింగుపల్లి గ్రామ సర్పంచ్ అనిత ఆధ్వర్యంలో లింగుపల్లిలో జేఏసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించే వరకు పరిసరా గ్రామాల ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు దస్తగిరి, మల్లయ్యగౌడ్, రాజు, లక్ష్మణ్‌నాయక్, గోవిందు, రేఖ్యానాయక్ పాల్గొన్నారు.

భజనమండలి సభ్యులకు విరాళం

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని శ్రీఆదిఆంజనేయస్వామి భజనమండలి సభ్యుల దుస్తులకోసం వింజామూర్ మాజీ సర్పంచ్ కుమ్మరి రాములు రూ.10వేలను శనివారం మండల కేంద్రంలోని శ్రీఆదిఅంజనేయస్వామి దేవాలయంలో విరాళంగా అందించారు. ఈ దర్భంగా ఆయన ప్రతి శనివారం ఈ దేవాలయంలో అన్నదానకార్యక్రమం నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి రాఘవేందర్‌రావు, భజనమండలి సభ్యులు రాచాల వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



మిడ్జిల్: మండల పరిధిలోని కొత్తూర్‌లో యువజన నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను శనివారం ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట ఎంపీపీ శాంతమ్మ, జెడ్పీటీసీ శశిరేఖ, సర్పంచ్ రాధిక, నాయకులు ప్రతాప్ రెడ్డి, పాండు యాదవ్, బీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: మండల పరిధిలోని లింగంపేట, స్టేషన్‌తండాలలో శనివారం క్రికెట్ పోటీలను జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య ప్రారంభించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. అదేవిధంగా మల్లెబోయిన్‌పల్లిలో కబడ్డీ పోటీలను ఆ గ్రామ సర్పంచ్ పద్మమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య, దశరథ్‌రెడ్డి, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కుర్మ రాములును మన పాలమూర్ అభివృద్ధి ఫోరం నాయకులు పరామర్శించారు. ఎస్‌వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాములను శనివారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు, వైద్య చికిత్స ఎలా అందుతుందని తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పండుగ సాయన్న సామాజిక సేవసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణముదిరాజ్, ఫోరం అధ్యక్షుడు మున్నూర్ రవి, మైత్రి యాదయ్య, పటిల్ వెంకటేష్, గాలి సుధాకర్ ఉన్నారు. .

కనులపండువగా గోదా కల్యాణం



జడ్చర్ల టౌన్: ధనుర్మాసం పురస్కరించుకుని శనివారం రాత్రి మండలంలోని గంగాపురం లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయం గర్భగుడి ఎదురుగా ఉన్న మంటపంలో గోదాదేవి రంగనాయకుల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఆర్థిక సాయం అందజేత

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నివసించే ఆటో నడిపే వ్యక్తి సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. మందులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఆనంద్‌కుమార్ ఆర్థిక సహాయం చేశారు. శనివారం ఆయన వద్దకు వెళ్లి తన వంతుగా ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మహమ్మదాబాద్: పార్టీకి నిత్యం సేవలు అందిస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. శనివారం మహమ్మదాబాద్‌కి చెందిన సీనియర్ కార్యకర్త గోవర్ధన్‌రెడ్డికి గుండెకు సంబంధించిన ఆపరేషన్ కావడంతో ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, రాజేశ్వర్, వెంకటయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడిపూజ

స్టేషన్ మహబూబ్‌నగర్: మకరజ్యోతి దర్శనం సందర్భంగా శనివారం సాయంత్రం జిల్లా కేంద్రం పద్మావతీకాలనీ అయ్యప్పగుట్టవద్ద భక్తిశ్రద్ధలతో పడిపూజ నిర్వహించారు. అంతకుముందు ఉదయం గణపతిహోమం, అయ్యప్పస్వామికి అష్టాభిషేకం, పుష్పాభిషేకం పూజలు చేశారు. హన్మేష్‌చారి పూజారి ఆధ్వర్యంలో పడిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పనామస్మరణతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భగవంతురావు, పంబరాజు గురుస్వామి, చంద్రశేఖర్, ప్రభాకర్, జనార్ధన్, మోనేష్‌శెట్టి, హరి, శ్రీను, శివ, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: బాదేపల్లి పట్టణ శివారులోని ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం రాత్రి మహాపడిపూజ కనులపండవగా సాగింది. శబరిమలైలో మకరజ్యోతి దర్శనం అనంతరం 17మెట్ల పడిని అలంకరించి పడిపూజ చేశారు. పడిపూజలో గురుస్వాములు రంజిత్‌బాబు, దేవా, వెంగమాంబ శ్రీను, శివయ్య పాల్గొన్నారు.


హారతి ఇస్తున్న పూజారి

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్పక్షేత్రంలో మకర జ్యోతి దర్శనాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

బసవేశ్వరుడి క్రాంతి దినోత్సవం పవిత్రమైంది

మహబూబ్‌నగర్ రూరల్: కర్ణాటకలోని కూడలి సంగమంలో జనవరి 14న జరిగే బసవేశ్వరుడి క్రాంతి దినోత్సవం పవిత్రమైనదని వీరశైవ లింగాయత్–లింగబలిజ అధ్యక్షుడు పోకల శివుడు అన్నారు. శనివారం వీరశైవ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వరుడి క్రాంతి దినోత్సవం పురస్కరించుకుని పద్మావతి కాలనీలో గల బసవేశ్వరుడి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌లింగం, సిద్ధిరామప్ప, కొండ వీరన్న, నాగభూషణం, ఉమాపతి, శివశరణప్ప, లక్కాకుల నాగభూషణం, వీరభద్రయ్య, సంతోష్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ముఖ్యమని గాధిర్యాల్ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. గాధిర్యాల్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాలుకాస్థాయి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన మహమ్మదాబాద్ జట్టుకు బహుమతిని అందించారు.


పద్మావతి కాలనీలో బసవేశ్వరుడి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఘనంగా ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు


హోమం నిర్వహిస్తున్న గ్రామస్తులు

గండేడ్: మండలంలోని మన్సూర్‌పల్లిలో ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అభిషేకం హోమం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా ఆ ప్రాంతం ఆంజనేయ స్వామి నామస్మరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాములు మాట్లాడుతూ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు అందుకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షుడు గోపాల్, తాలుకా నాయకులు నర్సప్ప, శంకరయ్య, తిరుపతయ్య, శ్రీనివాస్, మండయ్య పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మహబూబ్‌నగర్ రూరల్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని దివిటిపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సీఐటీయూ నాయకుడు కిల్లె గోపాల్, దివిటిపల్లి సర్పంచ్ జరీనాబేగంలు హాజరై మాట్లాడారు. సంక్రాంతి క్రీడలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. కొత్త పంటలతో కొత్త ఒరవడితో సంక్రాంతి మొదలవుతుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనురాధ, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు, సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్, నాయకులు జహంగీర్, శ్రీనివాసులు, రవిశంకర్, కృష్ణ, శ్రీను, నరసింహ, పద్మ, లక్ష్మి, నాగమణి, ఆసియాబేగం పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

అడ్డాకుల: మండలంలోని కందూర్ సమీపంలో స్వయంభూగా వెలిసిన శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ వి.శ్రీకాంత్ అన్నారు. మూసాపేట మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి నామాల సుభాస్‌చంద్రబోస్ ఆలయం వద్ద సొంత ఖర్చులతో మహామండపంపై గ్రానైట్ బండలు వేయించారు. అదేవిధంగా ప్రధాన ఆలయంలో భక్తుల క్యూ వద్ద స్టీల్ పైపులతో రేయిలింగ్ ఏర్పాటు చేయించారు. శనివారం ఆలయం వద్ద దాత కుటుంబ సభ్యులను ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించి అభినందించారు. దేవాలయం అభివృద్ధికి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగి అనంతసేన్‌శర్మ, గ్రామస్తులు రమేష్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రాములు, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.


సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

క్యాలెండర్ ఆవిష్కరణ



మిడ్జిల్: మండల కేంద్రంలో ఓ పాఠశాలలో శాలివాహన కుమ్మర సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం అధ్యక్షుడు యల్మశెట్టి శ్రీనివాసులు, పర్వతాలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కాంతమ్మ మాట్లాడుతూ అందరి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్మర కులస్తులకు పింఛన్ ఇవ్వడంతోపాటు భవన నిర్మాణానికి ప్రభుత్వ తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎండీ గౌస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి, సర్పంచ్ రాధిక పాల్గొన్నారు.

చిన్నరాజమూర్‌లో కబడ్డీ పోటీలు

దేవరకద్ర: మండలంలోని చిన్నరాజమూర్‌లో శనివారం కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సర్పంచ్ జయమ్మ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో గోపాల్, ప్రేమ్‌కుమార్, సుధాకర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇళ్లు దగ్ధం

నవాబుపేట: మండల పరిధిలోని కొత్తపల్లిలో శనివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు నర్సింహులుకు చెందిన ఇళ్లు నిప్పంటుకొని దగ్ధమైంది. మంటలు, పొగతో ఇంటి నుంచి రాగ చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పగా పాక్షికంగా దగ్ధం అయ్యింది. దీంతో దాదాపుగా రూ.లక్ష విలువైన ఆస్తినష్టం వాటిల్లిందని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అయితే ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణమా అనే వివరాలు తెలియాల్సి ఉంది.

వృద్ధులకు పింఛన్లు

అడ్డాకుల: మండలంలోని బలీదుపల్లికి చెందిన ఇద్దరు వృద్ధులు గాజుల రజియాబేగం, బాలరాజుకు ఇటీవల కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో సర్పంచ్ పద్మనర్సింహ, టీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌యాదవ్ కలిసి జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వారికి ప్రభుత్వం నుంచి పింఛన్లు మంజూరయ్యే వరకు ప్రతి నెలా చెరో రూ.2వేలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా రూ.4వేలను పంపించడంతో శనివారం స్థానిక నాయకులు వారికి అందజేశారు. నగదు సాయం చేసిన జెడ్పీటీసీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దమందడి టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వేణుయాదవ్, రాజవర్ధన్‌రెడ్డి, గురుభాస్కర్‌రెడ్డి, శివరాములు, శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు నగదు అందజేస్తున్న గ్రామస్తులు

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

నవాబుపేట: గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం మరింతగా కృషి చేయాలని ఎంపీటీసీ తులసీరాంనాయక్, సర్పంచ్ రఘు, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని కొల్లూర్‌లో నిర్వహించిన కొల్లూర్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ టోర్నీలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు తమవంతుగా సహకరిస్తున్నామని, ప్రభుత్వం మరింత చేయూతనివ్వాలని వారు సూచించారు. వారం రోజుల పాటు జరిగిన ప్రీమియర్ లీగ్ పోటీలో మొదటి బహుమతి పొందిన విజేతలకు సర్పంచ్ రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ. 5 వేలను మాజీ సర్పంచ్ రాజు అందించారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు ఉపసర్పంచ్ నర్సింహాచారి, రామకృష్ణ, వెంకటయ్య, కృష్ణ, లింగం తదితరులు పాల్గొన్నారు.


కొల్లూర్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

రాచాలలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

అడ్డాకుల: మండలంలోని రాచాలలో శనివారం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రూ.1.30లక్షల విలువైన పార్వతీపరమేశ్వర ఉత్సవ విగ్రహాలను బహూకరించారు. దీంతో విగ్రహాలను గ్రామంలోని సరస్వతీదేవి దేవాలయం నుంచి శివాలయం వరకు ఊరేగింపు చేపట్టారు. గ్రామస్తులు భజనలు, కీర్తనలతో ఊరేగింపు చేపట్టగా అర్చకులు వీరబసవయ్యస్వామి, చంద్రశేఖర్‌స్వామి శివాలయం వద్ద ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

జడ్చర్ల: స్థానిక మున్సిపాలిటీ పరిదిలోని 3వ వార్డులో పలు కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారికి సంబంధించి ఓ పార్టీ నాయకుడు సొంత ఖర్చులతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన సంఘటన శనివారం చర్చనీయాంశంగా మారింది. జడ్చర్ల–కల్వకుర్తి ప్రధాన రహదారిని అనుసరించి శ్రీ వెంకటేశ్వర కాలనీ, సరస్వతీ నగర్, రాజీవ్‌నగర్, మదురానగర్ తదితర కాలనీలకు వెళ్లేందుకు వినియోగిస్తున్న ప్రధాన రహదారి అడుగడుగున గుంతలమయంగా తయారైంది. ఈ రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చాలని దాదాపు దశాబ్దకాలంగా డిమాండ్ ఉంది. అయితే రోడ్డును మరమ్మత్తులు చేయించలేని దుస్థితి నెలకొంది. దీంతో స్కూల్ బస్సులతో పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోడ్డుకు సంబంధించి సమస్యలను స్థానిక అధికారులకు, పాలకులకు పలుమార్లు వివరించినా కనీసంగా స్పందించిన పాపాన పోలేదని ఆయా కాలనీల వాసులు తెలిపారు. ఈ క్రమంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో స్థానిక బీజేపీ నాయకుడు అనంతకిషన్ స్పందించి తన సొంత ఖర్చులతో రోడ్డుపై మొరం పోయించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. అధికారంలో ఉన్న వారు పట్టించుకోకున్నా సేవ చేసేందుకు అధికారం ఉండాల్సిన అవసరం లేదని నిరూపించారని కొనియాడారు.


సరస్వతీకాలనీలో మరమ్మత్తు పనులు